# పేపర్ టైగర్స్



"నేను పేపర్ టైగర్లని పెళ్ళి చేసుకొని నా వ్యక్తిత్వం చంపుకోను. యీ పిరికి వాళ్ళని చేయిపట్టి బ్రతకవలసిన అవసరం నాకు లేదు' ఈ అభిప్రాయం వ్యక్త పరిచే యువతిని ఆ అభిప్రాయాని కొచ్చేలా చేసిందెవరు ?"

**కె. రామలక్ష్మి**


వాతావరణం ప్రేమికులకి అనుకూలంగా వుంది. కొంచెం చలిగాలి చురుకు-చురుకున పొడుస్తోంది. అలా అని బాధగా లేదు. అమావాస్య ముందు రోజులేమో ఆకాశం మరీ నల్లగానూ, నక్షత్రాలు మరీ తెల్లగానూ, మెరుస్తున్నాయి. చంకీ బిళ్ళలు కుట్టిన వెల్వెట్ బట్ట పరచినట్టు అందంగా వుంది ఆకాశం. సముద్రం కూడా అందంగానే వుంది. చీకట్లో నీళ్ళు నల్లగా కరిగిన తారులా మెరుస్తున్నాయి. అట్టడుగున ఉట్టినే వుండనివ్వని చేతులేవో కెలుకుతున్నట్టు నీటిపైన కదలిక ఆగక కన్పిస్తూంది. చిరుతరగల కొసలకి తగిలి నక్షత్రాల వెల్గు వెండిలా మెరుస్తూంది. ఒడ్డుకి వచ్చే ముందు వేయి పిల్లతరగల్లా విరుగుతూన్న అలల అంచులు అందంగా మన నరసాపురం లేసులాగా కన్పిస్తూ కవ్విస్తూంది. అంత నిశ్శబ్దంలోనూ సముద్రం గోల-గోలగా వుంది.

నీటికి కొంచెం దూరంగా అలల అంచులు కూడా తగలనంత దూరంలో డీ పొడి యిసుకతో ఆడుతూ కూర్చుంది ందరి. చిన్న పుల్లతో తన పేరు రాస్తూ, ని చుట్టూ పిచ్చి-పిచ్చి లతలు గీస్తూ—ళ్ళు చెరుపుతూ కూర్చుని వుంది.... ప్పటికే ఎనిమిది గొవస్తుండడం వల్ల నం పల్చ పడ్డారు. అడపా తడపా ఓ రుకులవాడో, వేరుసెనక్కాయలవాడో గ్గిరగా వచ్చి అడిగిపోతున్నాడు, మనిషి నిషి మరీ దగ్గిరసా వచ్చేదాకా ఆ చీకట్లో నబడ్డం లేదు. అందుకే అలా అడిగి ప్పుడల్లా వులిక్కి పడుతూంది సుందరి. ోకిరీ కుర్రాళ్ళు గుంపులు-గుంపులుగా ట్టూ తిరిగి వాళ్ళలో వాళ్ళుగా స్వగతం ాట్లాడుకుంటున్నారు. 'ఎవరి కోసంరా ా నిరీక్షణ?' 'పిట్ట కొంచెం కూడా రికిది కాదు కాబోలు!' 'రంగప్రవేశం సిన అనుభవజ్ఞురాలు కాబోయ్' పల్కి-రమ్మా?....ఏవేవిటో వాగుతున్నారు.... సుందరి వాళ్ళ మాటలు విని నవ్వుకుంది. ...వు సంధ్యలున్నవాళ్ళు. తల్లీ తోడూ ...న్నవాళ్ళే అయివుంటారు. పెళ్లాం పిల్ల ...న్నవాళ్ళు కూడా అయివుంటారు. ఐతే ...యుకు ఆడది ఒంటరిగా కన్పిస్తే ఓ రాయి విసరక వుండలేరు. అది వారి ...జం. వారి వేటగాడి తత్వం. ఏం చేస్తాం? అనుకుంది.

హార్బరు ప్రాంతం లైట్లు సముద్రం లోకి చొచ్చుకుపోయి నీటి మీదగాని వున్నాయా అనిపిస్తున్నాయి. గుల్ మెహాల్ పువ్వుల వాసన మత్తెక్కిస్తూంది. రాత్రికి ...ల్ అవుతున్న పక్షుల గోల వినడానికి గమ్మత్తుగా వుంది. పడుకోబోయే ముందు ...దుకో యింత గోల? అనుకుంది సుందరి.

ఆరు నుంచి తొమ్మిదిన్నర లోపల

వస్తానన్నాడు మూర్తి. ఆఫీ పని ముగించి స్నేహితులతో సిని: కి వెడుతున్నానని చెప్పి....అలా-అలా గతిరిగి చివరికి బీచికి వచ్చేసరికి పున్నరే అయింది. కాని యింక తిరగడా: చోటు లేక అక్కడే కూర్చుని మూ రాక కోసం ఎదురు చూడాలని నిశ్చయిం కుంది సుందరి. మూర్తికేం? మగవాడ ఎన్ని గంటలకి యింటికి వెళ్ళినా ఏమి అనరు. పైగా ఉద్యోగం చేస్తున్న కొ కులని తుమ్మితే ఊడిపోయే ముక్కుని చూసుకున్నట్టు అతి జాగ్రత్తగా చూసుక టారు. అదే ఆడపిల్ల పరిస్థితి వేరు. ఎంత దువు చెప్పించినా ఆమెకి వ్యక్తిత్వం చ్చిం దమకోరు. ఎంత ఉద్యోగం చేస్తున్నా ఆమె స్వతంత్రురాలని అనుకోరు. తల్లి తండ్రులెప్పటికి మారతారో-అనుకు ... అలా అనుకుంటూంటే సుందరి తన తండ్రి, అన్న జ్ఞాపకం వచ్చారు. 'షూ కెడుతున్నా' నంటే తండ్రేనా నని ఊరుకుంటాడేమో గాని అన్న రు మాత్రం 'ఏ సినిమాకి? ఎన్ని గంట టకి? ఎవరితో వెడుతున్నావు?' యిన్ని ప్ర లు వేస్తాడు. తననుభవించే స్వేచ్ఛా స తం త్రాలు తన చెల్లెలు అనుభవిస్తే ఎ కు చూడలేడో—యిప్పటికీ అర్థం దు సుందరికి. ఎప్పుడేనా అనిపిస్తుంది - తన మీద పై చేయడానికెవరినేనా ప ం చడం లేదు కదా: అని. అన్నం ని తల్చుకుని నవ్వుకుంది సుందరి. న్న య్యకి స్నేహితులు ఎక్కువే. అ పా తడపా అమ్మాయిలని కూడా సినిమా సీ హోటలుకి టిఫిన్‌కి అసీ తీసుకెడతాడ — కాని ఎవరితో ఎక్కువ స్నేహం చేయ . ఎప్పుడేనా 'నువ్వు ఎవరితోరా వెడుతునా పు బస్సులో—నేను బస్సు స్టాండ వున్నాను' అంటే....'అచ్చే పొ వుంటావు. నా పక్క సీటులో ఎ కూర్చుని వుంటారు' అనేస్తాడు ఏమా తడువుకోకుండా. అలాంటప్పుడు వాడ అసహ్యం కూడా వేస్తుంది సుందరికి. ఉట్టి పిరికివాడుగా తోస్తాడు. తనని మ టైగర్‌లా భయపెట్టిఅరికట్టాలని చూస్తా . కాని వాడుట్టి పేపర్ టైగర్. అన్నగా తల్చుకుని నవ్వుకున్న సుందరి దగ్గిర


ఏమ్ వ్ !!! నేను తయారు చేసిన టపాకాయ పేలింది ...

టార్చి వెలుగు పడేసరికి ఉలిక్కి పడింది. చేతిలో కర్ర. ఇంకో చేతిలో టార్చి .. ఇసకలో బూట్లతో నడవలేక కాబోలు - పోలీసు బూట్లు లేకుండా వున్నాడు. చీకట్లో వాడి నెత్తిమీది ఎర్ర టోపీ నల్లగా కన్పిస్తూంది.

'ఏయ్, ఏం చేస్తున్నావిక్కడ కూర్చుని? లే-లే' అని అదలించాడు.

'టైము పదిన్నర దాటింది. ఆడదానివి.. ఒంటరిగా యిక్కడెందుకున్నావు?' అడిగాడు.

'ఒకరి కోసం ఎదురు చూస్తున్నాను' అంది సుందరి.

'వ్యభిచారం నేరం అని తెలియదా' తొడ మీద లాఠీతో కొట్టుకుంటూ అడిగాడు.


'కాదనెవరన్నారు? నేను నా స్నేహితుని కోసం ఎదురు చూస్తున్నానంటే:' అంది.

'లే-లే. లేచి అలా రోడ్డెక్కు. ఇక్కడ కూర్చుందుకు వీలులేదు' అంటూ లేచేదాకా వూరుకోలేదు పోలీసు.

'పదిన్నర దాటింది. మూర్తి యిక రాడు' అనుకుని నెమ్మదిగా రోడ్డెక్కి యింటికేసి నడవడం ప్రారంభించింది.... మైలాపూరు రోడ్లన్నీ అప్పుడే నిర్మానుష్యం ఐపోయాయి. అక్కడా-ఇక్కడా, ఒకటి-అరా టీ కొట్లు తెరిచి వున్నాయి.

సుందరి పాదాలు మొరాయిస్తున్నాయి నడవనని. మనసు మొద్దు బారింది ఆలోచించి ఆలోచించి. ఇంటికి వెళ్ళ బుద్ధి పుట్టడం లేదు. కాని వెళ్ళక తప్పదు. ఇంక ఎక్కడికి వెడుతుంది....'ఇంటికి వెళ్ళగానే వీధిలోనే వుంటారు నాన్న' అనుకుంది. అవును. ఇంత లేటయింది యింకా రాలేదేం' అన్న బెంగ ఆయనది. ఇరవై ఎనిమిదేళ్ళు దాటిపోయినా తన కూతురు ఏం తెలియని అమాయకురాలనో-వస్తుందో రాదో అనో ఆ భయం - అనుకుంది.... అన్నయ్య మెలుకువగానే వుంటాడు. వాడికి తన బాధ్యత మరీ ఎక్కువ! అడ్డమైన తిరుగుళ్ళు తిరిగి రాకపోతే కొంపకి తిన్నగా చేరకూడదు?' అని ఎప్పుడూ అడుగుతాడు వాడు. 'వాడలా అని అనే నన్ను మూర్తి స్నేహంకేసి మళ్ళించాడు' అనుకుంది సుందరి.

తలొంచుకుని నెమ్మదిగా నడచివస్తున్న కూతుర్ని దూరంలోనే చూశారు రాఘ




వయ్యగారు. గబ-గబ ఎదురు నడిచా తండ్రి ఆత్రంగా రావడం చూసి నవ కుంది సుందరి.

'ఏం నాన్నా?' అంది పల్కరింపు

'ఇంతాలస్యం అయిందేమమ్మా? వా చిందులు తొక్కుతున్నాడింట్లో' అన్నా బాధగా.

'ఎందుకు?' అడిగింది సుందరి.

'ఏం చెప్పను తల్లీ! నీకు స్వే యిచ్చి వాడి పరువు తీస్తున్నాంట నే, మీ అమ్మా. వాడి స్నేహితులు అ వాడిని చూసి దొంగ నవ్వులు న తున్నారుట. 'నీ చెల్లెలికేం లేవో' అంటున్నారుట హేళనగా....ఒకటి త ల్లీ....సాయంత్రం ఆరు గం కి వచ్చాడు అప్పటినుంచీ ఇదే స. "బాధగా అంటూన్న తండ్రి జబ్బ కుంది సుందరి. ఆప్యాయంగా తన పట్టుకున్న సుందరి చేయి తన దో చేత్తో నిమిరాడు, "నువ్వేం బాధ కు నాన్నా. వాడి పరువు కొంచెం నేను సిన మాట వాస్తవమే!" అంది నెమ్మది

'ఏమిటమ్మా నువ్వనేది?'

"అవును నాన్నా, వాడి క్లాస్ ట్, స్నేహితుడు,మూర్తిని నేను చాలాక ంగా ప్రేమిస్తున్నాను. మేం పెళ్ళి చే వా లని అనుకుంటున్నాం. ఈ రోజు న్నీ నిర్ణయించి నీకు చెప్పాలనుక ను నాన్నా!" సుందరి గొంతు ఒణికింది.

"అయ్య తల్లీ! వాడికేటమ్మా పెళ్ళి. వాడు వారం రోజులు సెలవుపెట్టి వెళ్ళాట్ట అందుకేనా వాడిలా మండి పడుతున్నాడు!" భయంగా అన్నారు రాఘవయ్యగారు. నోటమాట రాలేదు సుందరికి.

కాని నవ్వొచ్చింది. తన అన్నగారి లాగే మూర్తి కూడా కాబోలు! అనుకుంది.

"ఏమ్మా? ఏం మాట్లాడవేం?"సుందరి చేయి అందుకుంటూ అడిగారు.

ఏం లేదు నాన్నా చెప్పడానికి. అన్నయ్య చూడు. అందరమ్మాయిలతో స్నేహం చేస్తాడు. కాని ఎవరికీ పెళ్ళిచేసు కుంటానని ప్రమాణం చేయడు. వాడు చాలా ధైర్యస్తుడిలా పోజు పెడతాడు. తీరా అవసరం అయ్యేసరికి నిలబడక పారి పోయి వస్తాడు వీడి స్నేహితుడే కదా ఆ మూర్తి! అందుకే నన్ను మోసంచేసి ఉం టాడు' అంది. "ఇప్పుడెలా తల్లీ, ఎలా?" భయంగా అడిగారు.

"నీకెందుకు నాన్నా భయం. నేను ఉద్యోగం చేస్తున్నాను. నన్ను నేనే కాదు నిన్ను అమ్మనీ కూడా పోషించగలను. అన్నయ్య దయాదాక్షిణ్యాలు మనకి అనవ సరం నువ్వేం భయపడకు" అంది.

"రేపు నువ్వు పెళ్ళి చేసుకుని ఒక ఇంటిదానివై వెళ్ళిపోతే వాడే కదమ్మా నాకు దిక్కు?"

"నేను పెళ్ళి చేసుకోను నాన్నా. యీ పేపర్ టైగర్లని పెళ్ళి చేసుకుని నా వ్యక్తి త్వం చంపుకోను. యీ పిరికి వాళ్ళని చేయిపట్టి బ్రతకవలసిన అవసరం నాకు లేదు నాన్నా. కాని ఒక్కటి...." ఆగింది సుందరి.

వీధి మెట్లు ఎక్కబోతూ ఆగారు రాఘ వయ్యగారు.

"నేను పిల్లని పెంచుకుంటాను నాన్నా!" అంది వినీ వినబడనంత నెమ్మదిగా.

పక్కనే పిడుగు పడ్డంత ఉలిక్కి పడ్డారు రాఘవయ్యగారు. సపోర్టుకి ద్వార బంధం పట్టుకున్నారు.

"అవును నాన్నా, నాకిప్పుడు మూడో నెల. నేను పాపని పెంచుకుంటాను. పెళ్ళి చేసుకోను" అంది నిశ్చింతగా.

"సంఘం?" ఏదో అనబోయారు.

"సంఘం ఎవరు? నాకు జీతం రాళ్ళి చ్చేది ప్రభుత్వం నాకు మానసికానందం ఇచ్చేది—నా కడుపున పుట్టబోయే పాప. ఈ రెండు చాలు నాకు. సంఘంతో నాకు పనిలేదు." అంటూ లోపలికి అడుగు పెట్టింది.

"అవునవును. నువ్వు అన్నిటికీ అతీతు రాలివి. మేం ఎలా చస్తే నీకేం?"అంటూ విరుచుకుపడ్డాడు. లోపలికింకా పూర్తిగా అడుగుపెట్టను కూడా లేదు సుందరి.

"అన్నయ్యా, అనవసరంగా నోరు పారేసుకోకురా, నాకు చుట్టుపక్కల వాళ్ళంటే భయంలేదు. నీకే ఆ భయం అంచేత నెమ్మదిగా మాట్లాడు' అంది కామ్‌గా.

పళ్ళు కొరికాడు అన్నయ్య.

'మూర్తి వెనకపడి సిగ్గూ ఎగ్గూలేకుండా తిరిగావు. వాడిప్పుడు కట్నం కానుకలతో హాయిగా పెళ్ళి చేసుకుంటున్నాడు. ఇంక నువ్వు తలెత్తుకెలా తిరుగుతావు?"

"నీలా కాదు మూర్తి అనుకుని పొర పడ్డాను. నిజం పులి అనుకున్నాను. ధైర్యంగా ప్రేమించాడు, పెళ్ళి చేసుకుం టాడనుకున్నాను. కాని వాడూ నీ

పేపరే. పులివేషం కట్టగానే పులి అయి తా(రా!'' అంటూ నవ్వింది.

'రాస్కెల్ ఎంత ధైర్యం నీ కొట్టడానికన్నట్టు చేయి ఎత్తాడు అన్నర

"ఏం ఆగిపోయావు: కొట్టాలి కొట్టు. అయితే కొద్దేముందు నీకె హక్కుందో తేల్చుకో.... నేను నీపైఆ పడి బ్రతకడం లేదు.''

"అదేగా నీ పొగరు: రేపే ఉద్యో రిజైను చేయిస్తాను.ఇంట్లోనే పడివుండ '' గర్జించాడు.

'బాబూ.'' అడ్డురాబోయారు రా వయ్యగారు.

"మ్యూరుకోనాన్నా.....ఆ రోజు పోయాయిరా అన్నయ్యా. నువ్విప్పించ ఉద్యోగం కాదు నువ్వాడ దియ్యడాని, నువ్వు చెప్పించిన చదువుకాదు లాక్కు దుకు....నాకూ వ్యక్తిత్వంవుంది. అను ఊన్యురాలివి కమక మోసపోయాను బెబ్బులిలా విరుచుకు తిరిగే ఛాతీలని చూ యింక తెలిసిందిగా....ముందే మీ మ లను కప్పుకున్న పులిబొమ్మలు తొలగి చూస్తాలే''అంటూ వంట ఇంట్లోకి వెళ్ళ యింది. చేయి పట్టుకు ఆపాడు అ గారు.

"రేపు నువ్వు ఉద్యోగం మా లేదా!''


"నేను సంపాదించకపోతే నాకడుపు పెరిగే పిల్లని నువ్వు పోషిస్తావా?' గింది.

"మైగాడ్!'' అదరిపడ్డాడు అన్నగా

"నాన్నగారూ, దీన్ని పంపించేస్తే నేనీ ఇంట్లో ఒక్కక్షణం కూడా ఉండ అన్నాడు.

'బాబూ, కొంచెం ఓపికపట్టు.'

"ఒద్దు నాన్నా వెళ్ళనీ తరవాత ఎల నెట్టేసే బాధ్యతలని యిప్పుడే నెత్తే




న్నాడు! తెలివైనవాడు'' అంది సుందరి. గట్టిగా చప్పుడు చేస్తు బయటికి నడిచాడు అన్నగారు.

తల్లి నోటికి కొంగు అడ్డు పెట్టుకుని దుఃఖం ఆపుకొందుకు ప్రయత్నిస్తూంది.

తల్లి దగ్గిరకి వెళ్ళి ఆమె తల నిమి రింది సుందరి. 'అమ్మా నీకేం భయం లేదమ్మా. నేను లేనా? యీ రోజుల్లో కొడుకులు కంటే కూతుళ్ళే నయం అని అంతా చెప్పడం వినలేదా! మన చుట్టు పక్కల కుటుంబాలన్నీ ఓసారి చూడమ్మా! గుర్తింపులేని బాధ్యతలు ఎవరు మోస్తు న్నారో తెలియడం లేదా? నేను అంతా గుర్తించేలాగే....మీకు కొడుకునై, కూతు రిలా ఆప్యాయంగామిమ్ములని నాగుండెల్లో దాచుకుంటానమ్మా, భయం ఎందుకు!'' అంది ధైర్యంగా.

"అమ్మా, సుందరీ'' అంటూ కూతురి గుండెల్లో తల దాచుకుని భోరుమంది సుందరి తల్లి.

ఆ రాత్రి ఆ ఇంట్లో విస్తళ్ళు లేప లేదు నిజమే. కాని అలా శాశ్వతంగా వుండిపోదు కదా!

"భీకరమైన తుఫాను ఓసారి రగిలితే గాని ప్రశాంతత విలువ ఎలా తెలుస్తుంది!'' అనుకుని కళ్ళు మూసుకుంది సుందరి.

ఆమె తీసుకున్న నిశ్చయం ఆమెకు విశ్రాంతి నిచ్చింది. గర్వాన్ని కూడా యిచ్చింది.

